www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 150 | మంగళవారం | 12.11.2024

## రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా?

రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు

ప్రభుత్వం స్పందించి కొనుగోళ్లు జరిగేలా చూడాలి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



02

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌లు బదిలీలు

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి




02

## అందరినీ సమాన స్థాయికి తీసుకొస్తాం..

ప్రజలందరినీ సమాన స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తా

జిల్లాలో సంపూర్ణత అభియాన్ విజయవంతంగా సాగుతుంది

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో

పర్యగనతో కేంద్రమంత్రి బండి సంజయ్

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన యంత్రాంగంతో సమీక్ష



02

## రైతులను ఇబ్బందిపెడితే ఊరుకోను

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టొద్దు

అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

ఉన్నత ఉద్యోగులూ.. నెలకొకసారైనా ఊర్లకు వెళ్లండి

సమస్యలు అడిగి తెలుసుకోవాలలి

మేం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే...

మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు

మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఓడించాలని సీఎం పిలుపు

మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి

రెండు కళ్లలాంటి వారన్న సీఎం

దేశంలో ఉన్నవి మోదీ వర్గం... గాంధీ వర్గమని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



02

## ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. అప్పుడే వణికిపోతే ఎలా..?

హైదరాబాద్‌లో

ప్రకంపనలు కనిపిస్తున్నాయి

బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్

సీఎం సొంత

నియోజకవర్గంలోనే

కలెక్టర్‌పై రైతులు తిరగబడ్డారు



02

## రైతుల దుస్థితిపై బీజేపీ పర్యటన

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిర్ణయం

మేరకు రైతులను కలవనున్న బీజేపీ నేతలు

మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కై


రైతుల పొట్ట కొట్టే పని చేస్తోంది

మూసీ ప్రక్షాళన పేరుతో

పాదయాత్రలు కాదు

రైతుల దగ్గరకు వెళ్లాలని

ఎంపీ లక్ష్మణ్ డిమాండ్



02


## ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

అమీన్ పూర్‌కు చేరుకున్న బృందం

గతంలో సర్వే నంబరు 12లో కూల్చివేతలు

శిథిలాల తొలగిస్తారా? లేదా?

అని ఆందోళనలో జనాలు



02

## తనను కాపాడుకునేందుకు కేటీఆర్ ఢిల్లీకి

ఫార్ములా ఈ రేసింగ్

అక్రమాలపై కేటీఆర్ మీద

ఆరోపణలు వస్తున్నాయి

స్వయంగా కేటీఆరే కార్ రేసింగ్ కి డబ్బులు

ఇచ్చామని చెప్తున్నారు

కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై

సంచలన వాఖ్యలు చేసిన

మంత్రి పొన్నం ప్రభాకర్



02

## రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

దేశంలోని ఏ రాష్ట్రం

చేయని విధంగా రుణమాఫీ

సీఎం రేవంత్ రెడ్డి

ఇప్పటికే రైతు ఖాతాల్లోకి 32 వేల కోట్లు వేశాం

పంట నష్టపోయిన

రైతు ఖాతాలోకి

10 వేల రూపాయలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



02

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌లు బదిలీలు

**ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా శ్రీధర్.. దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కే అదనపు బాధ్యతలు అప్పగించారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి, రవాణా శాఖ కమిషనర్‌గా కే.సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కూడా కృష్ణ భాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, లేబర్ కమిషనర్‌గా సంజయ్‌కుమార్, జీఏడీ కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, ఆయుష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి నియామకం అయ్యారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖలో పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 8 మంది ఐఎఫ్ఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.




## అందరినీ సమాన స్థాయికి తీసుకొస్తాం..

- **ప్రజలందరినీ సమాన స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తా**
- **జిల్లాలో సంపూర్ణత అభియాన్ విజయవంతంగా సాగుతుంది**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యగనతో కేంద్రమంత్రి బండి సంజయ్**
- **కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన యంత్రాంగంతో సమీక్ష**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకాంక్షిత జిల్లాలు, మండలాలలో కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ ఫలాలు చిట్ట చివరి వ్యక్తి వరకు చేరడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని బండి సంజయ్ తెలిపారు. అభివృద్ధి కాని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలి.. అభివృద్ధి అయిన ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో 112 వెనుకబడిన జిల్లాలను, దేశవ్యాప్తంగా 500 మండలాలను నీతి అయోగ్ గుర్తించిందని తెలిపారు. ప్రజలందరినీ సమాన స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. మరోవైపు.. జిల్లాలో సంపూర్ణత అభియాన్ విజయవంతంగా సాగుతుందని బండి సంజయ్ చెప్పారు. అనంతరం మహాముత్తారం మండలంలో పర్యటించారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శనను తిలకించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఫలాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మోదీ ప్రభుత్వం పేదల కోసం కష్టపడి పనిచేస్తుంది.. పీఎం మోడి ఆదేశాలతో ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో పర్యటిస్తున్నానని అన్నారు. స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటివరకు అభివృద్ధి నోచుకోని గ్రామాలు ఉన్నాయని బండి సంజయ్ తెలిపారు. సంపూర్ణత అభియాన్ కింద దేశవ్యాప్తంగా 500 మండలాలు ఎంపిక చేశామని.. రాష్ట్రంలో 10 బ్లాక్ లు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద మహాముత్తారం మండలం ఎంపికైందన్నారు. నీతి అయోగ్ లో భూపాలపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలవాలని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతేనే, దేశం అభివృద్ధి చెందుతుందని బండి సంజయ్ తెలిపారు. కాగా.. మారుమూల మండలంలో కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత చేపట్టారు.




# రైతులను ఇబ్బందిపెడితే ఊరుకోను

- **ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టొద్దు**
- **అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి**
- **ఉన్నత ఉద్యోగులూ.. నెలకొక సారైనా ఊర్లకు వెళ్లండి**
- **సమస్యలు అడిగి తెలుసుకోవాలలి**
- **మేం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే... మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు**
- **మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఓడించాలని సీఎం పిలుపు**
- **మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారన్న సీఎం**
- **దేశంలో ఉన్నవి మోదీ వర్గం... గాంధీ వర్గమని వ్యాఖ్య**
- **తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అటువంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై ఎస్మా ప్రయోగించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ లకు సూచించారు.

**గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించలే...**

గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. "నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుంది. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన



పరిస్థితి ఉంది'' అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

**మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే... మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు...**

కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని... కానీ వాటిని రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారు అన్నారు. స్వాతంత్ర్యం రాగానే మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను విద్యాశాఖ మంత్రిగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఆయన విద్యా వ్యవస్థలో ఎన్నో విధానాలు తీసుకువచ్చారన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తోందన్నారు. తమ ప్రభుత్వంలో మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నాలుగు ఎమ్మెల్సీల్లో ఒకటి మైనార్టీలకు ఇచ్చామన్నారు. దేశంలో ఉన్నవి రెండే వర్గాలు అని... ఒకటి మోదీ వర్గం కాగా, రెండోది గాంధీ వర్గం అన్నారు. హిందూ, ముస్లిం భాయి భాయి అన్నదే తమ విధానమన్నారు. చార్మినార్ వద్ద గతంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని, అదే చార్మినార్ వద్ద రాహుల్ గాంధీ కూడా యాత్ర చేశారని తెలిపారు.

## రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- **దేశంలోని ఏ రాష్ట్రం చేయని విధంగా రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి**
- **ఇప్పటికే రైతు ఖాతాల్లోకి 32 వేల కోట్లు వేశాం**
- **పంట నష్టపోయిన రైతు ఖాతాలోకి 10 వేల రూపాయలు**
- **మంత్రి తమ్ముల నాగేశ్వరరావు**

**ప్రజానావ, హైదరాబాద్:**



రైతుకు ఎక్కడ కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జాతీయ రహదారిపై మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడారు. "రుణమాఫీ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేశారు. దేశంలో ఎప్పుడూ కూడా చేయని పని.. ఒక్కసారి ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు రుణమాఫీ చేశాం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మేము రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతు ఖాతాల్లోకి 32 వేల కోట్లు వేశాం. పంట నష్టపోయిన రైతు ఖాతాలోకి 10 వేల రూపాయలు వెళ్తున్నాయి. 10 వేల రూపాయలు వేయడం కారణంగా రైతుకు మేలు జరగడం లేదు కాబట్టి రైతుకి రైతు పంటకి బీమా మేమే కల్పిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో మేము చేసినట్లుగా రైతులకు ఏ రాష్ట్రం చేయడం లేదు. రైతులకు ఏ మేలు చేయని వారు రైతుల దగ్గర సానుభూతి పొందేందుకు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు.'' అని తుమ్మల ధ్వజమెత్తారు. "ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 46 మండలాల్లో 45 మండలాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. పాలేరు నియోజకవర్గానికి అత్యంత కరవు పీడిత ప్రాంతంగా ఉండేది. ఆ ప్రాంతానికి గత ప్రభుత్వంలో నీళ్లు అందించే అవకాశం వచ్చింది. ఇప్పుడు పాలేరుకి కూడా నీళ్లు వచ్చాయి. ఆ విషయంలో నాకు చాలా సంతోషంగా ఉంది. రఘునాథ పాలెం మండలానికి రెండు నదులు ఉన్నా నీళ్లు వచ్చే అవకాశం లేదు. ఖమ్మం ప్రజల దయ వల్ల నేను ఇక్కడకి వచ్చి కూర్చున్నా. హర్యా తండ వాళ్లు మంచి కూరగాయలు పండిస్తున్నారు. రఘునాథ పాలెం మండలానికి కూడా నీళ్లు అందిస్తే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 46 మండలాలకు నీళ్లు ఇచ్చిన సంతృప్తి నాకు ఉంటుంది.'' అని మంత్రి అన్నారు.

## ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

- **అమీన్ పూర్‌కు చేరుకున్న బృందం**
- **గతంలో సర్వే నంబరు 12లో కూల్చివేతలు**
- **శిథిలాల తొలగిస్తారా? లేదా? అని ఆందోళనలో జనాలు**

**ప్రజానావ, హైదరాబాద్:**


హైదరాబాద్‌లోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతుంది. గత కొద్ది రోజులుగా కూల్చివేతలను పక్కన పెట్టిన హైడ్రా మళ్లీ ఆక్రమిత నిర్మాణాలపై విరుచుకుపడుతోంది. హైడ్రా బృందం సోమవారం అమీన్ పూర్‌కు చేరుకుంది. జేసీబీలు, డిజాస్టర్ టీంతో సహా పటేల్ గూడకు అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా అధికారులు చేరుకున్నారు. పటేల్ గూడ గ్రామ పంచాయతీ పరిధి గతంలో సర్వే నంబర్ 12 లో కూల్చివేతలు ప్రారంభించింది. కూల్చివేసిన శిథిలాలను తొలగిస్తారా?.. లేక మరిన్ని ఇండ్లను కూల్చి వేస్తారా అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 22న కూడా గారెడ్డి జిల్లా అమీన్‌పూర్ లోనూ అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లో 28 నిర్మాణాలను నేలమట్టం చేశారు. వాటిలో 25 విల్లాలు, మూడు అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. కూల్చివేతలు రాత్రింబవళ్లు కొనసాగాయి. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన జనాలను పోలీసులు అక్కడి నుంచి పంపించేశారు. ఈ సందర్భంగా వారంతా అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర కిలోమీటర్ దూరంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు.. కూల్చివేతల వైపు ఎవరూ వెళ్లకుండా అడ్డుకున్నారు.



## రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా?

- **రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు**
- **ప్రభుత్వం స్పందించి కొనుగోళ్లు జరిగేలా చూడాలి**
- **మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**ప్రజానావ, హైదరాబాద్:**




తెలంగాణ మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయలోపం వల్ల పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణం తేమశాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలని, అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకోలేని దుస్థితికి రాష్ట్ర రైతాంగాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండిపడ్డారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి నష్టపోయిన పత్తి రైతులపై ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఎక్స్ వేదికగా విమర్శించారు. సీసీఐ, ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోళ్లు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు సమ్మె ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు అన్నారు. పత్తి రైతులు రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా?.. లేనట్లా? అని ప్రశ్నించారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు ఫొటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలని హరీశ్‌రావు నిలదీశారు. పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి వెళ్లే సీఎం, మంత్రులకు రైతుల సమస్యలను పట్టించుకొనే సమయం లేదా అని ప్రశ్నించారు.

## తనను కాపాడుకునేందుకు కేటీఆర్ ఢిల్లీకి

- **ఫార్ములా ఈ రేసింగ్ అక్రమాలపై కేటీఆర్ మీద ఆరోపణలు వస్తున్నాయి**
- **స్వయంగా కేటీఆరే కార్ రేసింగ్ కి డబ్బులు ఇచ్చామని చెప్తున్నారు**
- **కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై సంచలన వాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ రేసింగ్ అక్రమాలపై కేటీఆర్ మీద ఆరోపణలు వస్తున్నాయి.. స్వయంగా కేటీఆరే కార్ రేసింగ్‌కి డబ్బులు ఇచ్చామని చెప్తున్నారు.. తనను కాపాడుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్తున్నాడని అన్నారు. కేటీఆర్ తప్పు చేయకుంటే విచారణకు సహకరించాలని తెలిపారు. అమృత్ పథకం అక్రమాలంటూ కేటీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.. ఇప్పటికైన కేటీఆర్ తప్పు ఒప్పుకుంటే మంచిదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. అమృత్ పథకంలో అక్రమాలంటూ ఢిల్లీలో బీజేపీతో దోస్తీ చేసేందుకు వెళ్తున్నారు.. ఫార్ములా ఈ రేసింగ్ విషయంలో అక్రమాలపై చట్ట ప్రకారంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. అంతకుముందు.. ఖైరతాబాద్ రవాణాశాఖలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రవాణా శాఖలో నూతనంగా నియమించబడిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మొదటిసారి ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయానికి ముఖ్యమంత్రి రావడంపై ధన్యవాదాలు చెప్పారు. రవాణా శాఖలో చాల కాలంగా పెండింగ్ లో ఉన్న వాహన సారథిలో ఇప్పటికే 28 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి.. మనం కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచనతో అమలు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ తేవాలని ముఖ్యమంత్రి అనుమతితో 37 టెస్టింగ్ సెంటర్స్‌కి జీవో తెచ్చుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో వాహన స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం.. రోడ్డు ప్రమాదాలలో తెలంగాణలో రోజుకు 20 మంది మరణిస్తున్నారు.. రోడ్డు సేఫ్టీకి ముఖ్యమంత్రి చైర్మన్ గా ఉండే విభాగంలో అన్ని స్కూల్‌లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొన్నం తెలిపారు. ప్రజల ప్రాణాలు రక్షించడానికి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నూతన అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఇప్పటికే పని చేస్తున్న అధికారులు ఉన్నారు.. అన్ని డిపార్ట్మెంట్ లకి లోగో ఉంది.. రవాణా శాఖకి ప్రత్యేక లోగో తీసుకొచ్చి ముఖ్యమంత్రి రేవంత్ అనుమతితో ఎన్ఫోర్స్మెంట్‌కి ప్రత్యేక వాహనాలు తీసుకొస్తున్నామని తెలిపారు. రవాణా శాఖ చట్టాలు పకడ్బందీగా అమలు చేస్తున్నాం.. డ్రైవింగ్ లైసెన్స్ ఇతర వాటిలో రూల్స్ ప్రకారం ముందుకు పోతున్నామని మంత్రి పేర్కొన్నారు. రవాణా శాఖను సరిదిద్దడానికి కొత్తగా నియామకం అవుతున్న ఏఎంవీఐలను చెక్ పోస్టులకు కాకుండా.. ఎన్ఫోర్స్‌మెంట్‌లో ఉపయోగించుకొని శాఖ గౌరవాన్ని పెంపొందించాలని మంత్రి కోరారు.

### ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా..

## అప్పుడే వణికిపోతే ఎలా..?



- **హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం సొంత నియోజకవర్గంలోనే కలెక్టర్‌పై రైతులు తిరగబడ్డారు**


**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు కేటీఆర్ ఈరోజు మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే.. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోగానే కేటీఆర్ 'ఎక్స్'లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. 'ఇప్పుడే ఢిల్లీలో అడుగు పెట్టా.. హైదరాబాద్‌లో అప్పుడే వణికిపోతే ఎలా?.. హైదరాబాద్‌లో ప్రకంపనలు కనిపిస్తున్నాయి'. అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోవైపు.. కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

**శాంతిభద్రతల వైఫల్యానికి వికారాబాద్ ఘటనే నిదర్శనం...**

వికారాబాద్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి ఇదే నిదర్శనమన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే ఏకంగా కలెక్టర్‌పై రైతులు తిరగబడ్డారని అన్నారు. "సీఎం మూర్ఖత్వం వల్ల అధికారులు దెబ్బలు తింటున్నారు. రేవంత్‌రెడ్డి దురాశ, అవగాహన రాహిత్యం వల్లే ఈ దుస్థితి తలెత్తింది. ఫార్మాసిటీ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్న భూములను రద్దు చేశారు. పదిచోట్ల ఫార్మాక్లస్టర్లు పెట్టాలనే ఆలోచన వల్లే ఇంత అలజడి రేగింది. సేకరించిన భూములను అమ్ముకొని సొమ్ము చేసుకోవాలనుకున్నారు. ఇప్పుడు ఫార్మాసిటీ భవితవ్యం ప్రమాదంలో పడింది. కొడంగల్‌లో అన్నదాతల భూములు గుంజుకునే కుట్ర మొదలైంది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి, ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే భూస్థాపితం కాబోతోంది'' అని కేటీఆర్ అన్నారు.

## రైతుల దుస్థితిపై బీజేప పర్యటన

- **రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిర్ణయం మేరకు రైతులను కలవనున్న బీజేపీ నేతలు**
- **మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పొట్ట కొట్టే పని చేస్తోంది**
- **మూసీ ప్రక్షాళన పేరుతో పాదయాత్రలు కాదు**
- **రైతుల దగ్గరకు వెళ్లాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్**



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** రైతుల దుస్థితిపై బీజేపీ రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తుందని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిర్ణయం మేరకు రైతులను కలుస్తున్నామన్నారు. మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పొట్ట కొట్టే పని చేస్తుందని మండిపడ్డారు. నెల రోజులుగా కుప్పలు పోసిన ధాన్యాన్ని కొనే వారు లేరని.. కలెక్టర్, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని వారు సమాధానమిచ్చినట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళన పేరుతో పాదయాత్రలు కాదు.. రైతుల దగ్గరకు వెళ్లాలని డిమాండ్ చేశారు. మీ పాలన ఎలా సాగుతుందో రైతుల దగ్గరకు వెళ్తే అర్థం అవుతుందన్నారు. దున్నపోతు నిద్రల వ్యవహరిస్తున్న మంత్రులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం ఏం అవ్వాలి. రైతులు ఎటు పోవాలి? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఉదారంగా కేంద్రం రైతులను ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ రైతుల పొట్ట కొడుతుందని.. రేవంత్ ప్రభుత్వంలో క్వింటాల్ వడ్లపైన వెయ్యి రూపాయల నష్టానికి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రమే డబ్బులు ఇస్తున్నా.. ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారు? అని ప్రశ్నించారు. సన్నాలకు బోనస్ అన్నారు.. ఇప్పటికీ లేదని.. రైతు భరోసా.. కౌలు.. కూలి రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఇప్పటికీ అమలు కాలేదని మండిపడ్డారు. రైతు భరోసా కాదు కదా.. ఇచ్చిన హామీలన్నీ బంద్ చేశారన్నారు. ఎన్నికలకు ముందు అన్ని రకాల వడ్లకు బోనస్ అన్నారు.. ఇప్పుడు సన్నాలకు మాత్రమే బోనస్ అంటూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2014 లో యూపీఏ హయాంలో 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని. నరేంద్రమోడీ ప్రభుత్వం 92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. 27 కోట్లను ధాన్యం కొనుగోలుకు కేటాయించారని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన పైసలను రేవంత్ ఎందుకు ఖర్చు చేయడం లేదని అడిగారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదన్న నానుడిని గుర్తుచేశారు. తాము రాజకీయం కోసం కాదు.. రైతుల కోసం పర్యటనలు చేస్తున్నామన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం విడవమని స్పష్టం చేశారు.



## జర్నలిస్టులపై కేసు నమోదు విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**ప్రజానావ, వేములవాడ:**

యూసుఫ్ అనే వ్యక్తి తనపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారంటూ చేసిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ చేయకుండానే వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చేసిన కేసు నమోదుపై సంపూర్ణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ నాయకత్వంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించారు. యూసుఫ్ ఫిర్యాదుతో టీఎస్ జెయు నాయకులు కొల్లూరి శ్రీనివాస్, బాలకృష్ణ, గున్నాల నరేష్, ఖమ్మం రమాకాంత్, కోలగాని చందు, దూస రాజేందర్ లపై కేసు నమోదు చేశారని వారు వివరించారు. అక్రమంగా నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూసుఫ్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వివరించారు. ఈ మేరకు జిల్లా ఎస్ పి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎస్ జెయు నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి



- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన
- మాన్యువల్ ట్రై సైకిల్ అందజేత
- జిల్లా పాలనాధికారికి దివ్యాంగురాలు కృతజ్ఞతలు
- 123 దరఖాస్తుల రాక

**ప్రజానావ, సిరిసిల్ల:**

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 45, రెవెన్యూ శాఖకు 34, సిరిసిల్ల మున్సిపల్ కు 5,**

ఉపాధి కల్పన శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, సెస్ కార్యాలయం, తంగళ్లపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి నాలుగు చొప్పున, ముస్తాబాద్, గంభీరావుపేట ఎంపీడీఓ కార్యాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, డీఆర్డీఓ, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి రెండు చొప్పున, కోనరావుపేట, వేములవాడ ఎంపీడీఓ కార్యాలయాలు, బీఎస్ఎన్ఎల్, డీపీఆర్ఓ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, డీపీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్పీ ఆఫీస్, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, డీ సీ ఎస్ ఓ, డీఎం డబ్ల్యూఓకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.

**దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన**
**మాన్యువల్ ట్రై సైకిల్ అందజేత**
**జిల్లా పాలనాధికారికి దివ్యాంగురాలు కృతజ్ఞతలు**

నడవలేక ఇబ్బంది పడుతున్న ఓ దివ్యాంగురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణం స్పందించారు. ఆమెకు మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసి ఆమె ఇబ్బందిని దూరం చేశారు. వేములవాడ పట్టణానికి చెందిన ముక్తి కాంత సరోజన చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. తన దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి మాన్యువల్ ట్రైసైకిల్ అందజే యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించగా, ఆయన సరోజనకు ట్రై సైకిల్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసిన కలెక్టర్ కు దివ్యాంగురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు





**ప్రజానావ, వేములవాడ:**

కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈ నెల 2 నుంచి ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చే నెల 2వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలోఈఓ కె వినోద్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ధర్మపురి వాస్తవ్యులు కె నరహరి గారిచే శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు.

**సామూహిక కార్తీక దీపోత్సవం**

రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని సుహాసినీలచే సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చక నమిలకొండ రాజేశ్వర శర్మ, దుమాల నాగరాజు శర్మ, కట్కూరి వెంకటయ్య ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు పూజిత, తిరుపతి రావు, ప్రొటోకాల్ పరిరక్షకులు జి. అశోక్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో అక్రమార్కులకు అడుకట్ట

**ఎస్పీఎఫ్ ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్, ఎస్పీఎఫ్ సిబ్బంది**

**ప్రజానావ, వేములవాడ:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజన్న ఆలయంలో అడుగడుగునా అక్రమ దర్శనాలు చేపిస్తామంటూ డబ్బులు దండుకుంటున్న దళారులు..వీళ్ళందరికీ చెక్కుపెట్టిన ఎస్పీఎఫ్ ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది. ఆది,సోమవారం వచ్చిందంటే చాలు భక్తులు లక్షల్లో వస్తూ ఉంటారు. ఇదే అదునుగా భావించిన దళారులు గుండం లడ్డు కౌంటర్ల పక్కన తిరుగుతూ దర్శనాలు చేపిస్తామని నమ్మ పలుకుతూ ఒక్కొక్క భక్తుల వద్ద నుండి 200 నుండి 300 వరకు డబ్బులు తీసుకుంటూ ఏదో లైన్లో నుండి లోపలికి పంపిస్తున్నారు.లైన్లలో గంటల తరబడి నిలబడిన భక్తులు మోసపోయామని తెలుసుకొని చేసేదేమీ లేక వెళ్ళిపోతున్నారు.ఈ రోజు లడ్డు కౌంటర్ వద్ద అక్రమంగా బ్లాక్ లో కోడె టికెట్లు అమ్ముతున్న నలుగురిని చాకచక్యంగా పట్టుకొని వేములవాడ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ పి ఎఫ్ ఏ ఎస్ ఐ ఠాకూర్ కరణ్ సింగ్ తెలిపారు.

## ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి



- డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోని పరిష్కరించాలి
- సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్

**ప్రజానావ, సిరిసిల్ల:**

విజబుల్ పోలీసింగ్ అమలు పరుస్తూ ఇన్ఫర్మేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపీఎస్.,ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలని ,విలేజ్ పోలీస్ అధికారులు (వీపీఓ) స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని,పెండింగ్లో ఉన్న కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకొని,పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసిన జిల్లా ఎస్పీ.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5s అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.

**అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ...**

అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.

డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేయాలని,గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్ట్ లు నిర్వహిస్తూ,గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు,గంజాయి వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.అధికారులకు,సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీకాంత్, రమేష్,శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.




## వేములవాడలో మూడు రోజుల పాటు కటింగ్ షాపులు బంద్

**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక మున్సిపల్ స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపేల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం రాజు ,ఇన్నారం సాగర్ కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, గడ్డం తిరుపతి ఇన్నారం మహేష్,వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్.తంగళపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**ప్రజానావ, సిరిసిల్ల:**

స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్,వెంకట్ ఉపేందర్ రెడ్డి , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాధాభాయ్, ఓఎస్డీ సర్వర్ మియా, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం



**ప్రజానావ, సిరిసిల్ల:**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# వడ్లను కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**

కొనుగోలు కేంద్రాలలో గత 20 రోజుల నుండి ధాన్యం కొనుగోలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు ధర్నా రాస్తారోకోకు దిగారు సోమవారం మండలంలోని గవ్వలపల్లి చౌరస్తా వద్ద చేగుంట మెదక్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి రాస్తారోకోకు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మద్దతు తెలుపుతూ రాస్తారోకో లో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నాగరాజు లు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాటలకు పొంతన లేకుండా రైతుల కష్టాలు ఇబ్బందులు పట్టించుకోకుండా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ఉందని వారు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ రైతుల కోసం రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులను శాంతింప చేసి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు అత్తెల్లి నాగరాజు, నరేందర్రెడ్డి, సురేష్ గౌడ్, నాగరాజు ,రాజు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం ప్రారంభం

## రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్ షో

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**ప్రజానావ, దౌల్తాబాద్:**

రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కు కౌంట్ డౌన్ మొదలైందని ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ప్రారంభమైందని కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్ షో అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త రాజారాం మధు సోదరుడు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజారాం మధు సోదరుడు రాజారాం రాజారామ్ అకాల మరణం బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్రస్థాయిలో ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ 14 యేండ్ల తెలంగాణ ఉద్యమంలో కానీ 10 యేండ్ల పరిపాలనలో కానీ ఏ ఒక్క కలెక్టర్ మీద కానీ ఆర్డీవో ఇతర ఏ అధికారుల పైన దాడులు జరిగిన సంఘటనలు లేవన్నారు. కాంగ్రెస్ పాలనలో సీఎం సొంత నియోజకవర్గంలోనే కలెక్టర్, ఆర్డీవో ఇతర అధికారులపై దాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రజలు ప్రభుత్వం మీద వ్యతిరేకతతో అధికారుల మీద దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా..? ఈ దాడులకు ఎవరు బాధ్యతవహిస్తారు.? కేసిఆర్ ప్రభుత్వంలో 10 యేండ్లు అధికారంలో ఉన్నప్పుడు అధికారులను కంటికి రెప్పలా చూసుకున్నామన్నారు. 4 పెన్షన్ లేదు, కెసఆర్ కిట్టు లేదు, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం లేదు. ఇలా వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదన్నారు. ప్రజలు కార్మికులు ఉద్యోగులు ఎవరు ప్రశ్నిస్తే వారిని



అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంకి వెళ్లి ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీలు అన్ని నెరవేర్చమని అబద్ధాలు చెబుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎవరికోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా ఎగ్గొట్టారు. రుణమాఫీ పూర్తి చేయలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలలో అనేక సమస్యలు ఉన్నాయని ధాన్యం విక్రయిస్తే డబ్బులు వస్తాయో రావని నమ్మకంతో ప్రజలు దళారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. పత్తి కొనుగోలు కోసం సీసీఐ ప్రారంభించి వెళ్ళారు. తేమశాతం మరీ తక్కువగా ఉండాలని కొర్రీలు పెట్టడంతో రైతులు పండించిన పత్తి పంటను అమ్ముకునే మార్గం లేదన్నారు. అధిక వర్షాలతో పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయని కాస్తోకూస్తో పండిన పంటను కొనే నాధుడే కరువయ్యారని, సిసిఐ వాళ్ళతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేపట్టాలన్నారు. వరి ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ చెల్లిస్తామని ఎన్నికలలో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నరకం వడ్లకే బోనస్ చెల్లిస్తామని మాట మార్చారు. కొనుగోలు కేంద్రాలలో అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ప్రజల పక్షాన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్లు కరుణాకర్, తిరుపతి నర్సింలు, రామచంద్రం గౌడ్, గ్రామ అధ్యక్షులు బాల్ నర్స్, నాయకులు సత్యం, ఇప్ప దయాకర్, యాదగిరి గౌడ్, జగపతి రెడ్డి, శ్యామ్, మురళి గౌడ్, స్వామి, భార్గవ్, ప్రభాకర్, స్వామి, సందీప్, మల్లేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా గురుకుల స్పోర్ట్స్ మీట్

- మెదక్ లో ప్రారంభమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పోటీలు
- విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
- మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

**ప్రజానావ, మెదక్:**

2024-2025 సంబధించిన 10 వ రాష్ట్రస్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమైంది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలకు చెందిన 13 గురుకుల పాఠశాలల క్రీడాకారులు 1105 మంది హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్, అథ్లెటిక్స్, రన్నింగ్, బాల్ బ్యాడ్మింటన్, డిస్కస్ త్రో, చెస్, క్యారమ్, హ్యాండ్ బాల్ పోటీలు జరగనుండగా మొదటి రోజు ఈ పోటీలను మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, కో ఆర్డినేటర్ సువర్ణ లత క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ నెల 14 వరకు పోటీలు కొనసాగనుండగా విజేతలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నారు. జాతీయ, ఒలింపిక్స్, సొసైటీ జెండాలను ఓవరాల్ డీఎస్పీ, సీఐ నాగరాజు, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు ఎగురవేశారు. ముందుగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ ను ఘనంగా నిర్వహించారు. మెదక్ విద్యార్థినుల నృత్యం ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలోనూ రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. సీఐ నాగరాజు మాట్లాడుతూ మనం శారీరకంగా, మానసికంగా బలపడాలంటే క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. జిల్లా కో ఆర్డినేటర్ & మెదక్ ప్రిన్సిపాల్ సువర్ణ లత మాట్లాడుతూ నిరంతర సాధనతోనే విద్యార్థుల్లో అన్ని రంగాల్లో రాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రామక్కపేట్, చిన్న బోనాల, బద్దెనపల్లి, ఇల్లంత కుంట, వేములవాడ, చొప్పదండి, హుజూరాబాద్, వర్గల్, గజ్వేల్, కొల్చారం, తూప్రాన్, రామాయంపేట ప్రిన్సిపాల్స్, విద్యార్థులు హాజరయ్యారు.



# మెదక్ జిల్లా కోర్టులో రక్తదాన శిబిరం

**ప్రజానావ, మెదక్ :**

న్యాయ సేవా దినోత్సవన్ని పురస్కరించుకొని సోమవారం మెదక్ జిల్లా కోర్టులో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ తో పాటు పలువురు న్యాయవాదులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రూబిన ఫాతిమా, జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ గౌడ్, సూపరింటెండెంట్ శివ దాయల్, మెదక్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.




# బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**

చిన్న శంకరంపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఒకేషనల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకు వోజేటి ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ తెలిపారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీవీబీ బ్యాంక్ ను విద్యార్థినీ విద్యార్థులు సోమవారం బ్యాంకులోకి వెళ్లి అక్కడ జరిగే లావాదేవీల గురుంచి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ డిపాజిట్, క్రెడిట్, ఏటీఎం, యోనో యాప్, వంటి



అనేక విషయాలపై బ్యాంక్ మేనేజర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశిధర్, ఒకేషనల్ అధ్యాపకులు లక్ష్మీపతి, శ్రీవాణి, విక్రమ్, ఇంద్రారెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా

**దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజానావ, దౌల్తాబాద్:**

రాయపోల్ మండలంలోని ముంగీస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయమా తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి భాదిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అధైర్య పడొద్దని ప్రభుత్వం తరుపున అన్ని విధాల అండగా ఉంటానని భాదిత కుటుంబాలకు భరోసానిచ్చారు.ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట సుధాకర్, లింగారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ స్వామి, తిమ్మక్ పల్లి మాజీ సర్పంచ్ ఇప్ప మల్లేశం,నాయకులు కిష్టారెడ్డి ,మహేష్ యాదవ్, కరుణాకర్, రాజు, ఇస్మాయిల్, ఆంజనేయులు, మల్లేశం,ప్రభు,రామకృష్ణ,కొండరి స్వామి, సురేష్, ఆదిరెడ్డి, సిద్దిరాములు,తిరుపతి రెడ్డి,పద్మా రెడ్డి తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మరొకరికి తీవ్రగాయాలు**

**ప్రజానావ, చేగుంట:**

డ్రైవర్ నిర్లక్ష్యంతో రాంగ్ రూట్లో మూలమలుపు దాటుతున్న డిసీఎం వ్యాన్ ద్విచక్రవాహనంను డీ కొన్న సంఘటనలో ఒక్కరు అక్కడికక్కడె మృతి చెందాగా మరొక్కరికి తీవ్ర గాయాలు అయిన ఘటన చేగుంట శివారులోని బైపాస్ రోడ్డు మాక్కరాజిపేట్ బ్రిడ్జివద్ద సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన వడ్డెపల్లి వేణుగోపాల్ (32)గత అరు నెలల నుంచి హైదారాబాద్ లో ఓ ప్రయివేట్ ఉద్యోగం చేసుకుంట ఉన్నారు. అదివారం తన మిత్రుడు బొయిని రంజిత్ కుమార్ తో కలిసి హైదారాబాద్లో రూమ్ కాళీ చేసుకొని మల్లారెడ్డికి వస్తుండగా చేగుంట బైపాస్ వద్ద రాంగ్ రూట్లో మూలమలుపు దాటుతున్న డిసీఎం వ్యాన్ ద్వీచక్ర వాహనం ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వేణుగోపాల్ తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న రంజిత్ కుమార్ కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్తు మార్టం నిమిత్తం తుప్రాన్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.




# కోళ్ల ఫారం గోడ కూలి ఇద్దరు మృతి

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**





కోళ్ల ఫారం గోడ కూలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చిన్న శంకరంపేట మండలం కామారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న శంకరంపేట మండల పరిధి కామారం తండా పంచాయతీ పరిధిలో కోళ్ల ఫారం నిర్మాణ పనులు చేస్తున్న జార్ఖండ్ రాష్ట్రం బాస్నా గ్రామం, సాహెబ్ గంజ్ జిల్లా కు చెందిన వలస కూలీలైన యువకులపై గోడకూలి సిమెంట్ ఇటుకలు వ్యక్తుల మీద పడడంతో అక్కడికక్కడే అలాం, రఫిక్ అలాం, అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. ఇంతో సర్ అలాం,నసీం అక్తర్ లకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం వారిని ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి వెళ్ళి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్. ఐ నారాయణ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేయరాదు

**ప్రజానావ, దౌల్తాబాద్ :**

వర్షాకాలంలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలులో నిర్లక్ష్యం చేయరాదని దౌల్తాబాద్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట లక్ష్మమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మాత్కంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేసుకోవాలన్నారు. అకాల వర్షాలు కురిస్తే ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నీటి పాలవుతుందన్నారు. మండలంలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని ఐకెపి అధికారులకు సూచించడం జరిగిందన్నారు. గ్రామాలలో రైతులు ధాన్యాన్ని మీకు అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. దళారులకు విక్రయించి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాలకృష్ణరావు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజానావ, దౌల్తాబాద్:**


బీఆర్ఎస్ నేత దొమ్మాట గన్నమనేని మోహన్ రావు సోదరుడు బాలకిషన్ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసింది. కాగా, సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాలకృష్ణ రావు ,బి ఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి ఈ ప్రాంత ప్రజలను చైతన్యం చేయడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు.బాలకృష్ణ రావు నేరుగా కేసీఆర్ తో సంబంధాలు ఉండేవని ఆయన కార్యకర్తలతో గుర్తు చేసుకోవడం జరిగింది. ఇలాంటి నాయకులు చనిపోవడం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు ఈయనతో పాటు దౌల్తాబాద్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ మండల యువజన నాయకులు నర్రా రాజేందర్, తాజా మాజీ సర్పంచ్ దార సత్యానారాయణ ,స్టీవెన్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల ఆంజనేయులు ,దొమ్మాట సల్ల స్వామి ,దౌల్తాబాద్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు

**ప్రజానావ, చేగుంట:**

ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో సోమవారం తాసిల్దార్ సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గాను రెండు పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇప్పటి వరకు గ్రాడ్యూయేట్ దరఖాస్తులు 767, ఉపాధ్యాయుల 67 వచ్చాయని విటిని పరిశీలించి ఈనెల 27న డ్రాఫ్ట్ ఓటరు లిస్టును పబ్లికేషన్ చేయడం జరుగుతుందన్నారు, ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్



డిసెంబరు 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయన తోపాటు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఉన్నారు.

## కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి హేయమైన చర్య

- దాడికి పాల్పడ్డ నిందితులను అరెస్ట్ చేయాలి
- ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్

**ప్రజానావ, వికారాబాద్:** ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా వికారబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామసభలో పాల్గొనడానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,కడా ప్రత్యేక అధికారి కె. వెంకట్ రెడ్డి, కొండగల్ తహశీల్దార్ విజయ్, ఇతర రెవెన్యూ సిబ్బందిపై దాడిని ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్ ఖండించారు. ప్రజలకు వ్యతిరేకత ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కానీ ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడే హేయమైన చర్య అని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది వికారాబాద్ జిల్లాలో జరిగిన దాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులందరు నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలపాలని ఆయన సూచించారు.



# సీఎం ఇలాకాలో తిరగబడ్డ రైతులు

**ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, ప్రత్యేక అధికారి కారు అద్దాలు ధ్వంసం చేసిన రైతులు**

## కలెక్టర్, కడ ప్రత్యేక అధికారిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన రైతులు

**ప్రజానావ, వికారాబాద్:**

ఫార్మా కంపెనీకి భూసేకరణ నిమిత్తం ఉన్నతాధికారులు ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఏకంగా జిల్లా కలెక్టర్ కడ ప్రత్యేక అధికారి వాహనాలను రైతులు ధ్వంసం చేయడం గమనార్హం. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కోడంగల్ లో మరోసారి తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం ఇటీవల స్థల సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన నాయకులపై గ్రామ రైతులు దాడికి పాల్పడిన ఘటన నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేసి తిరిగి సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అవగా వారికి తీవ్రమైన పరాభవం ఎదురయింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్పేట్ మండలం లగచర్ల గ్రామంలో ఫార్మ కంపెనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమావేశానికి సిద్ధమైన అధికారులపై గ్రామానికి చెందిన రైతులు ఏకంగా దాడులకు పాల్పడ్డారు. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి (కడ) వెంకటరెడ్డి వాహనాలపై రైతులు దాడులకు పాల్పడి కారు అద్దాలను ధ్వంసం చేశారు. తీవ్ర ఉద్రుక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు హుటాహుటిన లగచర్ల గ్రామంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం బొమ్రాస్ పేట్ మండలం లగచర్ల గ్రామానికి వెళ్ళిన కలెక్టర్ ప్రత్యేక అధికారి రెవిన్యూ అధికారులపై గ్రామ రైతులు ఏకంగా రాళ్లు కర్రలతో దాడి చేయడం గమనార్హం. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సందర్భంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులను గ్రామస్తులను నిలువరించేందుకు ప్రయత్నించగా వెనుక వైపు నుంచి ఓ మహిళ దాడి చేసినట్లు సమాచారం.



సోమవారం ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ విషయమై రైతుల తో చర్చించేందుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేకంగా బొమ్రాస్పేట్ మండల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించే సమావేశ స్థలికి వెళ్లగా ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసేందుకు స్థలం సేకరించాలని నిర్ణయించిన లగచర్ల గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని అక్కడికి వెళ్లిన కొందరు రైతులు కలెక్టర్ తో వాగ్వాదానికి దిగారు. దీంతో లగ్గిచర్ల గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిచేందుకు వెళ్లిన కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి వాహనాలపై రైతులు, గ్రామస్తులు కొందరు మూకుమ్మడిగా దాడులకు తెగబడ్డారు. కలెక్టర్ అధికారులతో కలిసి గ్రామంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో గ్రామస్తులు ఒక్కసారిగా అధికారులు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అధికారులపై ముకుమ్మడిగా విరుచుకుపడ్డారు. వారు ఏకంగా జిల్లా కలెక్టర్ కారు అద్దాలను ధ్వంసం చేయడం గమనార్హం. శివారులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , కడ అధికారి వెంకట్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, తాండూర్ రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ తదితరులు బొమ్మరాస్ పెట్ గ్రామ శివారుకు వెళ్లగా లగిచర్ల గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేసిన రైతులు అధికారులను నమ్మించి దాడికి తెగబడటం గమనార్హం. బొమ్మరాస్ పేట్ శివారులో కాకుండా లగిచర్ల గ్రామంలోనే ప్రజానాభిప్రాయ సేకరణ జరపాలని అధికారులను నమ్మించిన రైతులు ఈ దాడులు చేయడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తన కారుపై దాడులకు పాల్పడడంతో పొలాల గుండా ఆత్మ రక్షణ కోసం పరుగులు తీయడం గమనార్హం. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు భారీ స్థాయిలో సంఘటన స్థలానికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



## నిత్య విద్యార్థిగానే విద్యను అభ్యసించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం 135వ జన్మ దినోత్సవం

**ప్రజానావ, వికారాబాద్:**

చదువుకునే క్రమంలో నిత్య విద్యార్థి గానే విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మౌలానా అబ్దుల్ కలాం 135వ జన్మ దినాన్ని పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని (మైనార్టీ సంక్షేమ దినం) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మైనార్టీల ప్రజల సంక్షేమతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు పెద్దపీట వేస్తుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తారని, ఇటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యను అందించాలని ఆయన తెలిపారు. చదువు విషయాల్లో ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థి గానే మసలుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినీలు వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని , చదువు పట్ల మరింత శ్రద్ధతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినిలు ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయి అధికారులు రాణించి ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ సూచించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడు కాకుండా మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో సేవలను అందించారని ఆయన తెలిపారు. విద్యార్థినిలు మంచి విద్యతోపాటు సామాజిక దృక్పథం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్తీనీలకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ మహబూబ్ ఫాతిమా, మైనార్టీ నాయకులు మహ్మద్ హాఫీజ్, ఏజాజ్ ఆరిఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**ప్రజానావ, వికారాబాద్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించేలా ప్రోత్సహించాలని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లాలోని శివ రెడ్డి పేట (అనంతగిరిపల్లి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/కళాశాల ఆవరణలో 10 వ జోనల్ స్థాయి అండర్ 14, 17, 19 బాలుర క్రీడా పోటీలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ లతో కలిసి శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా అతిధులకు స్వాగతం పలికారు. క్రీడా పోటీల్లో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి చిలుకూరు, మొయినాబాద్, హయత్ నగర్, ఇబ్రహీంపట్నం, గౌలుదొడ్డి, కందుకూర్ కొడంగల్, కొందుర్గు, పరిగి, శంషాబాద్, పెద్దముల్, శివారెడ్డి పేట్ ల నుండి 12 పాఠశాలకు సంబంధించిన 971 మంది విద్యార్థులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి చీఫ్ విప్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలాన్నారు. క్రీడలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సర్వ సాధారణంగా భావించి తమ ప్రతిభను ఇంకా మెరుగుపరుచుకునే విధంగా క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో వారి ప్రతిభను గుర్తించి ఆసక్తి ఉన్న రంగాల్లో మంచి శిక్షణ అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అంతేకాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో రాణించినట్లయితే ఉద్యోగల్లో కూడా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం తో పాటు మానసికంగా బలపడతారని ఆయన తెలిపారు.

కళాశాల ఆవరణలో వాలీబాల్ క్రీడను ప్రజా ప్రతినిధులతో కలిసి శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిటిఎస్ కాలనీలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను చీఫ్ విప్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/ కళాశాల విద్యా సంస్థల జోనల్ ఆఫీసర్ నిర్మల, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, వికారాబాద్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/ కళాశాల విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధికారులపై దాడిచేసిన వారిని వదిలిపెట్టం

**మల్టీ జోన్ – 2, ఐజీపీ సత్యనారాయణ**

**ప్రజానావ, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా బొంరాస్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, కడ చైర్మెన్ వెంకట్ రెడ్డి తదితర అధికారులపైన దాడి జరిగిన సంఘటనపైన మల్టీ జోన్ 2 , ఐ జి పి వి.సత్యనారాయణ వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో సాయంత్రం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఐ జి పి మాట్లాడుతూ లగచర్ల పరిసరాల ప్రాంతాల్లో టీజీఐఐసీ భూసేకరణ ప్రజా అభిప్రాయం కొరకు జిల్లా కలెక్టర్ ఇతర సిబ్బంది, పోలీస్ అధికారులు లగచెర్ల గ్రామానికి వెళ్ళి ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన మీటింగ్ స్థలంలో కలెక్టర్ మీటింగ్ లో ఉండగా బోగమోని సురేశ్ అనే వ్యక్తి కలెక్టర్, ఇతర అధికారులపైనా దాడి చేస్తే వాళ్ళు మళ్ళీ రారు అనే ఉద్ధేశ్యం తో కలెక్టర్ ని గ్రామంలో చాలా మంది ఉన్నారు. మీరు గ్రామం లోనికి వచ్చి వాళ్ళ అభిప్రాయం కూడా తీసుకోండి, వారు గ్రామంలో మీతో మాట్లాడటానికి వేచి చూస్తున్నారు అని కలెక్టర్ కి చెడు ఉద్దేశ్యంతో తెలిపి, కలెక్టర్ ని మరియు ఇతర అధికారులకు గ్రామంలోని తీసుకెళ్లి రాళ్ళతో, కర్రలతో దాడి జరిపించడం జరిగింది అని ఐ జి పి తెలిపారు. ఈ దాడి సందర్భంగా కడ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ లు తీవ్రంగా గాయపడడం జరిగింది. వికారాబా డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి స్వల్ప గాయాలు అయినవి. ఇట్టి దాడి సందర్భంగా బాధితుల ఫిర్యాదు మేరకు బొంరాస్పేట్ పోలీసు స్టేషన్లో 3 కేసులు నమోదు చేశారు. ఈ దాడిలో ప్రత్యేక్షంగా గాని పరోక్ష్యంగా గాని పాల్గొన్న వారిని ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టెక్నికల్, ఎస్ బి ఇతర అధికారుల ద్వారా ఆధారాలు సేకరించి వారిపై చర్యలు తీసుకుంటాం. ఇట్టి దాడికి ఉసిగొల్పిన ఎంతటి వారు అయిన సరే ఉపేక్షించేది లేదు. ఇట్టి దాడిలో పాల్గొన్న వారిని వీడియోల ద్వారా గుర్తించామని, వాళ్ళ సెల్ ఫోన్ కాల్ డాటా ద్వారా వారిని ప్రేరేపించిన వారిని గుర్తిస్తున్నామని వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## అయ్యప్ప శివ భక్తులకు ఆర్టీసీ గుడ్ న్యూస్

**తాండూరు డిపో మేనేజర్ సురేష్ కుమార్**

**ప్రజానావ, తాండూరు :**

పరమ శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తిక మాసం సందర్భంగా శబరిమల, పంచారామ శైవక్షేత్రాలను సందర్శన భక్తుల కోసం ఈనెల 17, 24 తేదీల్లో హైదరాబాద్ డిపో 2 నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం 5గంట లకు హైదరాబాద్ డిపో నుంచి బయల్దేరుతుందన్నారు. అమరావతి (అమరేశ్వరాలయం), భీమవరం (సోమేశ్వరాలయం), పాలకొల్లు (క్షీర రామలింగేశ్వరాలయం), ద్రాక్షారామం (భీమేశ్వరాలయం), సామర్లకోట (కుమార రామ భీమేశ్వరాలయం) క్షేత్రాల సందర్శన ఉంటుందని) మరిన్ని వివ రాలకు ఫోన్ నం. 99592 25253, 99592 26249 లేదా www.tgsrtcbus.in లో




సంప్రదించాలని, బస్సు టికెట్లు బుక్ చేసుకుని సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. తాండూరు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

**మాజీ ఎమ్మెల్యే ఆనంద్**

**ప్రజానావ, వికారాబాద్:**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజవకర్గం లగచర్ల గ్రామంలో ఓ ఫార్మాసంస్థ భూసేకరణ కోసం చేపట్టిన ప్రజాభిప్రాయసేకరణకు వచ్చిన కలెక్టర్పై దాడి జరగటం దురదృష్టకరమని ఈ దాడిని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తీవ్రంగా సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని దుద్యాలలో 1,350 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి ఫార్మా కంపెనీకి ఇవ్వాలని నిర్ణయించింది. దీనిపై ఇక్కడి రైతుల నుంచి పట్టాభూములను సేకరించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. రైతులు తమ ప్రాణం లాంటి భూములను ఔషధ కంపెనీకి ఇచ్చేదే లేదని తెగేసి చెబుతునే ఉన్న



పట్టింపు లేని ఈ ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తూ వారిని తీవ్ర మనోవేదనకు గురించేస్తుందని ఈ క్రమంలోనే వారు తిరగబడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటన కి పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి, రైతుల పట్ల, అధికారుల పట్ల ఆయనకు ఉన్న కపట ప్రేమ బట్టబయలైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు నిర్ణయాల వల్ల అటు ప్రజలు, ఇటు అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

## ప్రజావాణికి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ సుధీర్**

**ప్రజానావ, వికారాబాద్:**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 125 మంది దరఖాస్తు చేసుకున్నారని వద్దనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 125 అర్జీలకు గాను డి ఆర్ డి ఏ శాఖ, మరియు ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని పిర్యాదు దారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్. ఆర్డీవో వాసు చంద్ర, డీపీవో జయసుధ, ఏవో ఫరీన ఖాతుమ్, డిప్యూటీ తహశీల్దార్ దీపక్ జాన్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన సర్వేను పరిశీలన



**ప్రజానావ, వికారాబాద్:**

వికారాబాద్ మున్సిపాలిటీలోని బీటీఎస్ కాలనీలో కుల గణన సర్వే ను శాసనమండలి విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ తహసీల్దార్ ఎన్యూమారేటర్ ను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## విగ్రహాల ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజానావ, శంషాబాద్:**

మండలంలోని జూకల్ గ్రామంలోని ఆలయాల్లో విగ్రహాల ధ్వంసం కేసులో నిందితుడిని చేసిన పోలీసులు అరెస్టు చేసి ఆదివారం కోర్టులో హాజరుపర్చారు. జూకల్లో శనివారం రాత్రి ఓ యువకుడు చౌడమ్మ, సోమన్న ఆలయాల్లోని విగ్రహాలను ధ్వంసం చేయడంతో పాటు వస్త్రాలను తొలగించాడు. గమనించిన స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇతను మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లా సఫ్హేడా గ్రామానికి చెందిన సల్మాన్ అర్మాన్ తాడ్విగా పోలీసుల విచారణలో తేలింది. ఇతనిపై గతంలో రాయ్గడ్ జిల్లా తాల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం, ఇంటికి నిప్పు పెట్టిన కేసు నమోదు అయింది. ఈ కేసులో జైలుకు సైతం వెళ్లాడు. జూకల్ ఘటనలో ఇతనిపై కేసు నమోదు చేసిన పోలీసులు అతన్ని కోర్టులో హాజరు పర్చగా రిమాండ్కు పంపారు.




ఇటీవల వివాహేతర సంబంధాలు పెరిగిపోయాయి. దీని కారణంగా దాంపత్య జీవితంలో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. అలాగే ఆ బంధం విడాకుల వరకు వెళ్తుంది. అయితే పురుషులు, స్త్రీలు ఇతరుల వైపు ఎందుకు చూస్తారు? భర్త స్త్రీ మోజులో పడడం, భార్య ఇతర పురుషుడి మైకంలో పడడానికి కారణం చాణక్యుడు వెల్లడించారు. ఆ కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

# భర్తలూ.. ఈ తప్పులు అసలు చేయకండి

**శారీరక సంతృప్తి**

వివాహ బంధం బలంగా ఉండాలంటే భార్య, భర్తలకు శారీరక సంతృప్తి అనేది చాలా ముఖ్యం. వివాహబంధంలో మీరు మానసికంగా బలంగా ఉన్నా, శారీరక సంతృప్తి లేకపోతే ఆ బంధంలో కల్లోలం తప్పదని చాణక్యుడు వెల్లడించారు. దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, ఒకరికి ఒకరం ఉన్నామని భావన కలగాలంటే శారీరకంగా కలవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. శారీరక సంతృప్తి లేకపోతే స్త్రీ, పురుషులకు ఇతరులవైపు ఆకర్షితులవుతారని, అలా వారి మధ్య దూరం పెరుగుతుందని వివరించారు.



**చిన్న వయసులో పెళ్లి..**

చాలా మందికి చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తూ ఉంటారు. ఆ వయసులో పెళ్లి చేయడం వల్ల వివాహ బంధంలో సమస్యలు వస్తాయట. చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల.. భార్య భర్తలకు వివాహబంధం పై ఎలాంటి అవగాహనా ఉండదట. ఈ వయసులో వారు కోరికలపై శ్రద్ధ చూపుతారని, దీంతో వేరే వ్యక్తుల వైపు ఆకర్షితులవుతారని పేర్కొన్నారు. దీంతో పాటు చిన్న వయసులోనే పెళ్లి చేసుకోవడం వల్ల బాధ్యతల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. తద్వారా భాగస్వామితో గొడవలు మొదలై విడాకుల వరకు వెళ్తుందని చెప్పారు.

**నమ్మకం..**

ఏ బంధం అన్నా బలంగా ఉండాలంటే, ఎలాంటి గొడవలు లేకుండా బంధం కొనసాలాగంటే ఒకరిపై ఒకరికి నమ్మకం అనేది ఉండాలి. ముఖ్యంగా వివాహబంధంలో దంపతుల నమ్మకం చాలా ముఖ్యం. ఒకవేళ దంపతుల మధ్య నమ్మకం లేకపోతే వారిద్దరి మధ్య ప్రేమ ఉండదు, అనుమానం మాత్రమే ఉంటుంది. అందుకే భార్య, భర్తల మధ్య నమ్మకం ఉండాలంటున్నారు. లేకపోతే విడాకులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు.

మార్పు..

**మీకు నచ్చిన అమ్మాయికి ఎలా ప్రపోజ్ చేయాలి? ఎక్స్ పర్ట్ టిప్స్ "మీకు నచ్చిన అమ్మాయికి ఎలా ప్రపోజ్ చేయాలి? ఎక్స్ పర్ట్ టిప్స్ "**

దంపతులు ఇద్దరూ తల్లిదండ్రులు అయ్యేంత వరకు వారి మధ్య ప్రేమ అమితంగానే ఉంటుంది. సాధారణంగా మనం ఇది చూస్తూనే ఉంటాం. అయితే పిల్లలు పుట్టిన తరువాత ఇద్దరు తమ ప్రేమను పిల్లలపైనే చూపిస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా భార్య తన ప్రేమను పిల్లలపైనే చూపించడంతో పురుషుడు వేరే స్త్రీవైపు ఆకర్షితుడు అవుతాడని, తద్వారా బంధంలో ఎడబాటు మొదలవుతుందని చెప్పుకొచ్చారు.

**సమయం కేటాయించకపోవడం**

భార్య భర్తల మధ్య దూరం తగిన సమయం కేటాయించకపోవడం వల్ల కూడా పెరుగుతుంది. భార్య భర్తలు ఎప్పుడైతే తమ భాగస్వామికి తగిన సమయం కెటాయించరో అప్పుడు వారి మధ్య గొడవలు మొదలవుతాయని, అవి క్రమంగా ద్వేషంగా మారుతాయంటున్నారు. అందుకే భార్య భర్తలు ఇద్దరూ తమ భాగస్వామికి తగినంత సమయం కేటాయించాలని, లేకపోతే వివాహ బంధం తప్పనిసరిగా వివాహేతర బంధం వైపు అడుగులు వేస్తుందని నీతిశాస్త్రంలో ఉంది.





# బుల్లెట్ కాఫీతో ఇన్ని లాభాలా?

నెయ్యి కాఫీ.. దీనిని బుల్లెట్ ప్రూఫ్ కాఫీ అని కూడా పిలుస్తారు. ఇది నెయ్యి లేదా శుద్ధం చేయబడిన వెన్నతో తయారు చేస్తారు. దీనికి మన దేశంలో చాలా డిమాండ్ ఉంది. ఈ రిచ్ కాఫీ స్థిరమైన శక్తిని తక్షణమే అందిస్తుంది. మన కాన్సంట్రేషన్‌ను మెరుగుపరుస్తుంది. అలాగే బరువు తగ్గడానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇంతటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఈ కాఫీని ఇంట్లోనే చేసుకోవచ్చు. దీనిని ఇంట్లోనే ఎలా చేసుకోవాలి? ఈ టీ తాగితే ఎలాంటి లాభాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో పూర్తిగా వివరించాము. ఒక్కసారిగా ఈ స్టోరీని చూద్దాం రండి.. నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు కెఫీన్ విడుదలను నెమ్మదిస్తాయి. దీని కారణంగా ఈ కాఫీ తాగిన వారికి రోజంతా శక్తి లభిస్తుంది. సాధారణ కాఫీలు కలిపించే అడ్డంకులు ఈ కాఫీ కలిపించదు. ఈ నెయ్యి కాఫీలో కీటో కార్బ్ డైట్‌లు తక్కువగా ఉంటాయి. దీంతో ఈ టీని తాగడం వల్ల.. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. ఆ కొవ్వును కరిగించేందుకు ఈ బుల్లెట్ ప్రూఫ్ కాఫీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎందుకంటే నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు మీ శరీరానికి స్థిరమైన శక్తి అందిస్తాయి మరియు కీటోసిస్‌ను ప్రోత్సహిస్తాయి. నెయ్యి కాఫీ వారి ఏకాగ్రతను మరియు మానసిక స్పష్టతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, మరియు ప్రొడక్టివిటీని పెంపొందించడంలో ఇది అమోఘంగా పని చేస్తుందని పలు నివేదికల్లో వెల్లడైంది కూడా. నెయ్యిలో బ్యూటిరేట్ అనే కొవ్వు ఆమ్లం ఉంటుంది, ఇది గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది, ఈ కాఫీని గట్‌ఫ్రెండ్లీగా కూడా పిలుస్తుంటారు. నెయ్యిలో ఆరోగ్యానికి అవసరమైన ఎ, డి, ఇ, కె వంటి విటమిన్స్ ఉంటాయి. ఇవి సులువుగా కొవ్వులో కరిగిపోతాయి.

**ఇంట్లోనే నెయ్యి కాఫీ ఎలా తయారు చేసుకోవాలి?**

ఇంట్లో నెయ్యి కాఫీ తయారు చేయడం చాలా సులభం. ఈ కాఫీని ఇంట్లోనే ఎలా చేసుకోవాలి దానికి పదార్థాలు ఏంటి అనేది కింద వివరించాము పూర్తిగా చదవండి. మీకు నచ్చిన పద్ధతిని ఉపయోగించి ఒక కప్పు బ్లాక్ కాఫీని తయారు చేసుకోవాలి. అనంతరం ఆ వేడి వేడి బ్లాక్ కాఫీని ఒక బ్లెండర్‌లో పోయాలి. ఆ బ్లెండర్‌లో ఒక టేబుల్ స్పూన్ నెయ్యి కలపాలి. కావాలనుకునేవారు అదనంగా పాల క్రీమ్ కూడా వేసుకోవచ్చు. బ్లెండర్‌లో వేసుకున్న తరువాత కాఫీ స్మూత్‌గా, నురువు వచ్చేంత వరకు సుమారు 20 నుంచి 30 సెకన్ల పాటు బ్లెండ్ చేసుకోవాలి. అనంతరం ఆ కాఫీని ఒక గ్లాస్‌లో తీసుకొని దానికి రుచికి తగ్గట్టు స్టెవియా లేదా మాంక్ ఫ్రూట్ జ్యూస్‌ను కలిపుకుంటూ మంచిగా ఆ కాఫీని ఆనందించొచ్చు. ఈ కాఫీతో అనేక సమస్యలు తీరిపోవడంతో పాటు సమస్యలన్నీ దూరం అవుతాయి.



# ఉడిపి సాంబార్.. ఇంట్లోనే చేసుకోండిలా..!

**ఉడిపి హోటల్స్ లో సాంబార్ చాలా మందికి ఫేవరెట్. కానీ ఎంత ట్రై చేసినా ఇంట్లో ఆ టేస్ట్ రాదు. ఆ సాంబర్.. ఇడ్లీ, వడ, దోశ ఇలా ఏ టిఫిన్ లోకైనా అదిరిపోతుంది. ఈ సాంబార్ కు ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారు. ఈ సాంబార్ కొద్దిగా తిపీగా, కొద్దిగా కారంగా, పుల్లగా ఘుమఘుమలాడూ నోరూరిస్తుంది. ఉడిపి సాంబార్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.**

## కావాల్సిన పదార్థాలు:

- ★ నూనె 2 టేబుల్ స్పూన్లు
- ★ ఉల్లిపాయ 1 (తరిగినది)
- ★ పచ్చిమిర్చి 10 (పొట్టు తీసినవి)
- ★ టొమాటోలు 2 (తరిగినవి)
- ★ కరివేపాకు కొద్దిగా
- ★ పచ్చిమిర్చి 2 (పొడవుగా కోసుకోవాలి)
- ★ ఉప్పు రుచి ప్రకారం
- ★ పసుపు పొడి 1 టేబుల్ స్పూన్
- ★ చింతపండు రసం 23 టేబుల్ స్పూన్లు
- ★ బెల్లం 1 టేబుల్ స్పూన్
- * కొత్తిమీర కొద్దిగా

## పప్పు కోసం...

- ★ కంది పప్పు 1 కప్పు(పసుపు కందిపప్పు లేదా ఎర్ర కందిపప్పు)
- ★ పసుపు పొడి 1 టేబుల్ స్పూన్
- ★ నీరు 3 కప్పులు

## సాంబార్ మసాలా కోసం...

- ★ మిరపకాయలు 68
- ★ కొత్తిమీర గింజలు 5 టేబుల్ స్పూన్లు
- ★ చిక్ పీస్ 2 టేబుల్ స్పూన్లు
- ★ ఉరుతం పప్పు 2 టేబుల్ స్పూన్లు
- ★ జీలకర్ర 1 1/2 tsp
- ★ మెంతులు 1 టేబుల్ స్పూన్
- ★ కొబ్బరి 4 టేబుల్ స్పూన్లు (తురిమినవి)
- ★ నూనె 1 టేబుల్ స్పూన్

## సాంబారు కోసం కూరగాయలు...

- ★ క్యారెట్ 1 (తరిగినది)
- ★ మునగకాయ 2 (తరిగినవి)
- ★ బంగాళదుంప 1 (తరిగినది)
- ★ పసుపు గుమ్మడికాయ లేదా సొరకాయ 1 కప్పు (తరిగినది)
- ★ బెండకాయ ముక్కలు 1/2 కప్పు (తరిగిన)
- ★ వంకాయలు 3 (తరిగినవి)
- ★ బీన్స్ 5 (తరిగినవి)

## మసాలా కోసం...

- ★ నూనె/నెయ్యి 2 టేబుల్ స్పూన్లు
- ★ ఆవాలు 1 టేబుల్ స్పూన్
- ★ ఉద్దిపప్పు 1 టేబుల్ స్పూన్
- ★ జీలకర్ర 1 టేబుల్ స్పూన్
- ★ శెనగపప్పు 1 టేబుల్ స్పూన్
- ★ కరివేపాకు కొద్దిగా
- ★ ఇంగువ పొడి 1 టేబుల్ స్పూన్

## తయారుచేయు విధానం:

★ ముందుగా ఎర్ర కంది పప్పును నీళ్లతో బాగా కడిగి కుక్కర్‌లో వేసి, 3 కప్పుల నీళ్లు పోసి, పసుపు వేసి ఓవెన్‌లో ఉంచి, కుక్కర్‌ను మూతపెట్టి, 3 విజిల్స్ వచ్చేలా చేసి, తక్కువ మంట మీద ఉంచి, అది 5 నిమిషాలు ఉడకనివ్వండి. విజిల్ వచ్చిన తర్వాత కుక్కర్ తెరిచి పప్పును మెత్తగా చేయాలి. తర్వాత సాంబార్ మసాలా సిద్ధం చేసుకోవాలి. అందుకోసం స్టౌ మీద పాన్ పెట్టి అందులో 1 టీస్పూన్ నూనె పోసి వేడి అయ్యాక సాంబార్ మసాలా కోసం ఇచ్చిన పదార్థాలను ఒక్కొక్కటిగా వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి చల్లారనివ్వాలి. తర్వాత దీన్ని మిక్సీ జార్‌లో వేసి కాస్త నీళ్లు పోసి బాగా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత స్టౌ మీద వెడల్పాటి పాన్ పెట్టి అందులో 2 స్పూన్ల నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయలు, చిన్న ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టమాటా, కరివేపాకు వేసి 2 నిమిషాలు బాగా వేగించాలి. తర్వాత అందులో పైన పేర్కొన్న కూరగాయలను వేసి, కాస్త ఉప్పు చల్లి, పసుపు వేసి పచ్చి వాసన పోయే వరకు 5 నిమిషాలు వేయించాలి. తర్వాత అందులో నీళ్లు పోసి మూత పెట్టి కూరగాయలను 10 నిమిషాలు బాగా ఉడకనివ్వాలి. కూరగాయలు బాగా ఉడికిన తర్వాత అందులో ఉడికించిన పప్పు, రుబ్బిన సాంబార్ మసాలా, చిటికెడు బెల్లం మరియు చింతపండు రసం వేసి బాగా కలిపి, రుచికి సరిపడా ఉప్పు వేసి, తక్కువ మంట మీద ఉంచి 1015 నిమిషాలు ఉడకనివ్వండి. చివరగా స్టౌ మీద మరో పాన్ పెట్టి అందులో నూనె/నెయ్యి వేసి వేడయ్యాక అందులో ఆవాలు, ఉద్దిపప్పు, శెనగపప్పు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువ పొడి వేసి బాగా వేగించి సాంబారులో పోసి పైన కొత్తిమీర చల్లి తిప్పితే ఉడిపి





# టీమిండియాకు సవాల్ వంటిదే..

**న్యూఢిల్లీ:**

ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ టీమిండియాకు సవాల్‌గా మారింది. నవంబర్ 22 నుంచి ఈ సుదీర్ఘ సిరీస్‌కు తెరలేవనుంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను ఆడేందుకు భారత్ ఇప్పటికేఆస్ట్రేలియా బయలు దేరింది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు మినహా మిగతా ఆటగాళ్లు, సహాయక సిబ్బంది, ప్రధాన కోచ్ తదితరులు రెండు ప్రత్యేక బృందాలుగా ఆస్ట్రేలియాకు బయలు దేరనున్నాయి. ఇప్పటికే ఓ బృందం ఆస్ట్రేలియాకు చేరుకుంది. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలోని మరో బృందం కూడా ఆస్ట్రేలియా ప్రయాణం కానుంది. కాగా, సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి భార్య, పిల్లలతో కలిసి ఇప్పటికే ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరానికి చేరుకున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా ప్రయాణంపై అనుమానాలు నెలకొన్నాయి. అతను ఎప్పటి వరకు అక్కడికి చేరుకుంటాడనే దానిపై స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గమనిస్తే నవంబర్ 22 నుంచి జరిగే తొలి టెస్టులో రోహిత్ ఆడే అవకాశాలు పెద్దగా కనిపించడం లేదు. ప్రధాన కోచ్ గంభీర్ కూడా రోహిత్ ఆడతాడా లేదా అనే దానిపై స్పష్టత లేదని పేర్కొన్నాడు.

**పరీక్షలాంటిదే..**

ఇక, ఆస్ట్రేలియా సిరీస్ టీమిండియాకు అతి పెద్ద సవాల్‌గా మారింది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ క్లీన్‌స్వీప్‌కు గురైన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో బలమైన ఆస్ట్రేలియాతో సిరీస్ భారత్‌కు పరీక్షగా తయారైంది. సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు అద్భుతమైన రికార్డు ఉంది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై ఓడించడం ఎంత పెద్ద జటుకైనా సవాల్‌తో కూడుకున్న అంశమే. ప్రస్తుతం టీమిండియా తీవ్ర ఒత్తిడిలో ఉంది. కివీస్‌లో చేతిలో భారత్‌కు ఇలాంటి ఘోర పరాజయం ఎదురవుతుందని ఎవరూ ఊహించలేదు. ఏమాత్రం అంచనాలు లేకుండా సిరీస్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ చారిత్రక ప్రదర్శనతో భారత్‌ను చిత్తుగా ఓడించింది. అంతేగాక భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలను క్లిష్టంగా మార్చింది. డబ్లూటిసి ఫైనల్‌కు చేరాలంటే ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌లో 40 తేడాతో గెలవాల్సిన పరిస్థితి భారత్‌కు నెలకొంది. ప్రస్తుతం టీమిండియా ఆత్మవిశ్వాసం పూర్తిగా సన్నగిల్లింది. బ్యాటింగ్ వైఫల్యం జట్టుకు సమస్యగా తయారైంది. దీనికి తోడు రోహిత్ శర్మ జట్టుకు అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై సందేహం నెలకొంది. సిరీస్ సమీపిస్తున్నా రోహిత్ విషయంలో స్పష్టత రావడం లేదు. ఒకవేళ రోహిత్ అందుబాటులో లేకుంటే సారథ్య బాధ్యతలను బుమ్రా సమర్థంగా నిర్వర్తిస్తాడా లేదా అనేది అందరిలోనూ ఆందోళక కలిగిస్తోంది. ఒక మాటలో చెప్పాలంటే బోర్డర్‌గవాస్కర్ టెస్టు సిరీస్ భారత్‌కు పెద్దగా సమస్యగా తయారైందనే చెప్పాలి. కీలక ఆటగాళ్లు ఫామ్‌ల కోసం తంటాలు పడుతుండడం దీనికి ప్రధాన కారణం. రోహిత్, అశ్విన్, కోహ్లి తదితరులు ఫామ్‌ను కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. కెఎల్ రాహుల్ కూడా నిరాశ పరుస్తున్నాడు. యువ ఆటగాడు సర్ఫరాజ్ ఒకే ఇన్నింగ్స్‌లో మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుంటే ఈ సిరీస్ భారత్‌కు సవాలేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# మెరుగైన ప్రదర్శన చేస్తాం



ప్రధాన కోచ్ గౌతం గంభీర్

**ముంబై:**

ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు. సిరీస్‌లో తాము అంచనాలకు మించి రాణించడం ఖాయమన్నాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో ఓడినంత మాత్రాన తమను తక్కువ చేసి చూడడం సరికాదన్నాడు. ఎలాంటి స్థితినైనా ఎదుర్కొని ముందుకు సాగే సత్తా భారత్‌కు ఉందన్నాడు. జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నాడు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిల ఫామ్‌లకు సంబంధించి ఎలాంటి ఆందోళన లేదన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై వీరిద్దరూ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరుస్తారనే నమ్మకం ఉందన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమతూకంగా ఉందన్నాడు. ఆస్ట్రేలియాను ఓడించే అస్త్రాలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయన్నాడు. ఏ జట్టుకైనా గెలుపోటములు సహజమని, తమకు కూడా న్యూజిలాండ్ సిరీస్ ఇలాంటి ఫలితమే ఎదురైందన్నాడు. అయితే కివీస్ చేతిలో ఓడితే తాము ఒత్తిడిలో ఉన్నామని చెప్పడం సరికాదన్నాడు. కాగా, ఆస్ట్రేలియా సిరీస్‌కు బయలుదేరి వెళ్లే ముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించాడు.

# 'బోర్డర్ గావస్కర్ ట్రోఫీకే ప్రాధాన్యం.. ఆస్ట్రేలియా మమ్మల్ని పట్టించుకోవడం లేదు'



**పెర్త్:** పాకిస్థాన్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఆతిథ్య జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాక్ 21తో కైవసం చేసుకుంది. పాకిస్థాన్ టీమ్ 12 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ గెలవడం విశేషం. అయితే, తమ పర్యటనకు ఆసీస్ ఏ మాత్రం ప్రచారం కల్పించడం లేదని పాక్ తాత్కాలిక కోచ్ జేసన్ గిలెస్పీ అన్నాడు. కానీ, త్వరలో ప్రారంభం కానున్న బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నాడు. ''నిజం చెప్పాలంటే క్రికెట్ ఆస్ట్రేలియా ద్వారా మా వన్డే సిరీస్‌కు ఎలాంటి ప్రచారం జరగలేదు. ఇది కొంచెం ఆశ్చర్యం కలిగించింది. వారు (ఆస్ట్రేలియా) భారత్‌తో జరిగే బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ టెస్ట్ సిరీస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ సిరీస్‌ను ప్రచారం చేయడంలో ఫాక్స్ క్రికెట్ (ఆస్ట్రేలియా మీడియా) గొప్పగా పని చేస్తోంది. క్రికెట్ ఆస్ట్రేలియా వేటికి ప్రాధాన్యం ఇస్తుందో తెలిసింది. ఇది వారి ఇష్టం. కానీ, నేను ఈ వన్డే సిరీస్ కోసం ఎలాంటి ప్రకటనలు లేదా ప్రమోషన్‌ను చూడలేదు'' అని జేసన్ గిలెస్పీ వివరించాడు. ఆస్ట్రేలియా, పాక్ జట్ల మధ్య నవంబర్ 14 నుంచి మూడు టీ20ల సిరీస్ మొదలవనుంది. ఇదిలా ఉండగా.. ఆసీస్, భారత్ మధ్య నవంబర్ 22 నుంచి బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఆస్ట్రేలియా వేదికగా జరిగే ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇరుదేశాలు తమ జట్ల జట్లను ప్రకటించాయి.

టీమ్‌ఇండియా తొలి బృందం ఆదివారం అర్ధరాత్రి బయల్దేరి వెళ్లింది. రెండో బృందం ఇవాళ ఉదయం పయనమైంది. మంగళవారం నుంచి భారత జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొనే అవకాశముంది. టీమ్‌ఇండియాకు ఈ సిరీస్ చాలా కీలకం. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే భారత్ 40తో ఈ సిరీస్‌ను సొంతం చేసుకోవాల్సి ఉంటుంది.

# 12 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌కు సిరీస్



**పెర్త్:** వరుస పరాభవాలు.. జట్టులో విభేదాలు.. బోర్డులో అంతర్గత సమస్యలు.. కెప్టెన్ల మార్పు.. కోచ్‌ల రాజీనామా.. ఇలా కొంతకాలంగా సతమతమవుతున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ఓ చిరస్మరణీయ సిరీస్ విజయం. కొత్త కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ సారథ్యంలోని ఆ జట్టు 12 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ గెలిచింది. ఆదివారం చివరిదైన మూడో వన్డేలో 8 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసి, సిరీస్‌ను 21తో సొంతం చేసుకుంది. భారత్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు కెప్టెన్ కమిన్స్, స్మిత్, హేజిల్‌వుడ్, స్టార్క్, లబుషేన్ విశ్రాంతి తీసుకోవడంతో బలహీనపడ్డ ఆస్ట్రేలియా.. పాక్ ముందు తేలిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆ జట్టు 31.5 ఓవర్లలో 140 పరుగులకే ఆలౌటైంది. సీన్ అబాట్ (30) టాప్‌స్కోరర్. పేస్ త్రయం 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' హారిస్ రవూఫ్ (2/24), షహీన్ షా అఫ్రిది (3/32), నసీం షా (3/54) కంగారూ జట్టును దెబ్బతీశారు. అనంతరం ఛేదనలో 2 వికెట్లు కోల్పోయిన పాక్ 26.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. ఓపెనర్లు సయీం ఆయూబ్ (42; 52 బంతుల్లో 4×4, 1×6), అబ్దుల్లా షఫీక్ (37) తొలి వికెట్‌కు 84 పరుగులు జోడించి జట్టు విజయానికి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత రిజ్వాన్ (30 నాటౌట్), బాబర్ అజామ్ (28 నాటౌట్) మిగతా పని పూర్తిచేశారు. ఆసీస్ బౌలర్లలో లాన్స్ మోరిస్ (2/24) మెరిశాడు.



# భారత మహిళల శుభారంభం

**రాజ్‌గిర్:**

ఇక్కడ జరుగుతున్న ఆసియా విమెన్స్ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత మహిళా జట్టు శుభారంభం చేసింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 40 గోల్స్ తేడాతో మలేసియాను ఓడించింది. భారత్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. దూకుడైన ఆటతో గోల్స్ కోసం ప్రయత్నించింది. ఆట 8వ నిమిషంలోనే భారత్ ప్రయత్నం ఫలించింది. సంగీత కుమారి అద్భుత గోల్‌ను నమోదు చేసింది. దీంతో భారత్ 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత స్కోరును సమం చేసేందుకు మలేసియా తీవ్రంగా శ్రమించినా పలితం లేకుండా పోయింది. 43వ నిమిషంలో ప్రీతి దూబె భారత్‌కు రెండో గోల్‌ను సాధించి పెట్టింది. తర్వాతి నిమిషంలోనే ఉడితా భారత్‌కు మూడో గోల్ అందించింది. తర్వాత భారత్ మరింత మెరుగ్గా ఆడింది. ఆట 55వ నిమిషంలో సంగీత కుమారి తన రెండో గోల్‌ను నమోదు చేసింది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌లో 40తో ఘన విజయం సాధించింది.

# ముంబా జోరు



**నోయిడా:** ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యు ముంబా జోరు కొనసాగుతోంది. ఆదివారం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 3533 తేడాతో యూపీ యోధాస్‌పై విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో వెనుకబడ్డ ముంబా.. ఆ తర్వాత గొప్పగా పుంజుకుని గెలుపు వైపు నిలిచింది. అజిత్ (8), రోహిత్ (8) ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. యోధాస్ తరపున భరత్ (11) రాణించాడు. ఆరంభం నుంచి పాయింట్ల కోసం రెండు జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. ఆధిపత్యం చేతులు మారుతూ వచ్చింది. తొలి అర్ధభాగం ముగిసే సరికి యోధాస్ ఒక్క పాయింట్ (1716)తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత ముంబా పుంజుకుంది. రైడింగ్, ట్యాక్లింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసింది. ఆఖర్లో ఒత్తిడిని దాటి అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 3923తో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. హరియాణా జట్టులో రాహుల్ (8), మహమ్మద్రెజా (7), వినయ్ (7) మెరిశారు.

# భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ జరగదు

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే, ట్రోఫీలో పాల్గొనేందుకు భారత జట్టు పాకిస్థాన్‌కు వెళ్లకూడదని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని ఐసీసీతో చెప్పిందని పాక్ క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే, భారత జట్టు లేకుండా టోర్నీ జరగదని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. భారత జట్టు ఆడకపోతే టోర్నీ నిర్వహణకు ఆర్థిక చిక్కులు ఏర్పడతాయని పేర్కొన్నాడు. ''ఇది ఐసీసీ ఈవెంట్. టోర్నీ కోసం ప్రసారకర్తలు డబ్బు ఖర్చు చేశారు. కానీ, భారత్ ఆడుతుందని ఐసీసీ (ICC) హామీ ఇవ్వకపోతే ప్రసారకర్తలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రారు. భారత్ ఆడకపోతే ఆదాయం గణనీయంగా తగ్గిపోతుంది. గత పీసీబీ చీఫ్ 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో మేం శత్రు దేశ భూభాగంలోకి వెళ్తున్నామని చెప్పారు. ఒకవేళ భవిష్యత్‌లో పాకిస్థాన్.. భారత్‌తో ఆడకూడదని నిర్ణయం తీసుకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటుంది. పాక్‌లో పర్యటించకపోతే భారత్‌కు కూడా ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇది ఆర్థికాంశాలతో ముడిపడి ఉంది. బీసీసీఐ ఆర్థికంగా ఎంతో బలంగా ఉంది. పాకిస్థాన్‌కు అలాంటి పరపతి లేదు. ఇది కఠినమైన వాస్తవం. భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ జరగదని నేను కచ్చితంగా భావిస్తున్నాను. పాకిస్థాన్‌తో సహా ప్రతి జట్టు ఈ విషయాన్ని అర్థం చేసుకుంది. భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే టీమ్‌ఇండియా పాకిస్థాన్‌కు రాదని, భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించడం సాధ్యం కాదని తెలుసు. టీమ్‌ఇండియా మ్యాచ్‌లు యూఏఈలో నిర్వహించే అవకాశముంది' అని ఆకాశ్ చోప్రా విశ్లేషించాడు.



# ఐపీఎల్.. అండర్సన్‌ను ఎందుకు తీసుకోవాలంటే?: ఏబీ డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ ఐపీఎల్‌లో ఆడాలనే ఆసక్తితో ఉన్నాడు. 42 ఏళ్ల అండర్సన్ రూ.1.25 కోట్ల కనీస ధరతో తన పేరు వేలంలో నమోదు చేసుకున్నాడు. ఈ ఏడాదే అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన జిమ్మీ.. టీ20 క్రికెట్ ఆడి దాదాపు పదేళ్లయింది. అండర్సన్ ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ స్పందించాడు. అండర్సన్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మధ్య ఉన్న పోలికలను వివరించాడు. జిమ్మీ తన స్థాయి కంటే తక్కువ బేస్ ధరను నిర్ణయించుకున్నాడని, ధోనీ కూడా ఇదే విధంగా చేశాడని గుర్తు చేశాడు. మొన్నటివరకు రూ.12 కోట్ల వేతనాన్ని అందుకున్న ధోనీ.. వచ్చే సీజన్ కోసం సీఎస్కే జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తాను తీసుకునే మొత్తాన్ని గణనీయంగా తగ్గించుకున్నాడు. ధోనీని చెన్నై అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రూ.4 కోట్లకు రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే. ''ఎంఎస్ ధోనీ వేతనం తగ్గించుకోవాలని నిర్ణయించుకోవడం, జేమ్స్ అండర్సన్ 1.25 కోట్ల కనీస ధరను సెట్ చేసుకోవడం నాకు దాదాపు అదే రకమైన అనుభూతిని కలిగిస్తుంది. అండర్సన్ బేస్ ధర రూ. 1.25 కోట్లు. అతని స్థాయి బట్టి చూస్తే ఇది ఎంతో తక్కువ. బహుశా అతను ఇదే ధర దక్కించుకోవచ్చు. దాదాపు మూడు నెలల పాటు తన కుటుంబాన్ని విడిచిపెట్టి భారత్‌కు వెళ్లడానికి ప్రిపేర్ అవుతున్నాడు. అండర్సన్ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవచ్చు. అతను కొంతమంది యంగ్ ఇండియన్ ఫాస్ట్ బౌలర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవచ్చు. నేనే ఫ్రాంఛైజీ యజమానులలో ఒకడినైతే అండర్సన్‌ను రూ.23 కోట్లకు కొనుగోలు చేస్తా. నేను అతనిని కచ్చితంగా తీసుకుంటాను. ఎందుకంటే ఎంతో అనుభవజ్ఞుడైన అండర్సన్ కొంతమంది యువ ఆటగాళ్లతో తన అనుభవాలను పంచుకోవాలి. అతను డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంటే బౌలర్లలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. అండర్సన్‌కు 42 ఏళ్లు. అయినా అతనిలో ఇంకా ఎంతో క్రికెట్ దాగి ఉంది. మ్యాచ్‌లో విజయం సాధించడానికి బంతితో ఏం చేయాలో తెలుసు. అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఏదో ఒక జట్టు అతనిని కొనుగోలు చేస్తుందని భావిస్తున్నా'' అని డివిలియర్స్ పేర్కొన్నాడు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



## కమల్ హాసన్ కీలక నిర్ణయం.. ఇకపై అలా పిలవొద్దు అంటూ పోస్ట్

చెన్నై: అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై తనని ఎలాంటి స్టార్ ట్యాగ్స్‌తో పిలవొద్దని.. కేవలం కమల్ లేదా కమల్ హాసన్ అనే పిలవమని తెలిపారు. సినీ ప్రియులకు మరెన్నో అద్భుతమైన చిత్రాలు అందించాలనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. దీనిని తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా సోమవారం పోస్ట్ పెట్టారు. "నా వర్క్‌ని మెచ్చి ఉలగనాయగన్ వంటి ఎన్నో బిరుదులను అందించినందుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని. ప్రేక్షకులు, తోటి నటీనటులు, ఆత్మీయుల నుంచి వచ్చే ఇలాంటి ప్రశంసలు నా మనసుని తాకాయి. నన్నెంతగానో కదిలించాయి. ఏ ఒక్క వ్యక్తి ఊహకు అందనిదే సినిమా. అందులో నేను నిత్య విద్యార్థిని. ఆ రంగంలో ఎన్నో విషయాలు నేర్చుకోవాలని.. మరింత ఎదగాలని ఆశిస్తున్నాను. ఇతర కళల మాదిరిగానే సినిమా కూడా అందరికీ చెందినది. అసంఖ్యాక కళాకారులు, సాంకేతిక నిపుణులు, ప్రేక్షకుల సహకారం, విభిన్నమైన గొప్ప కథలకు ప్రతిబింబమే సినిమా. కళ కంటే కళాకారుడు గొప్ప కాదని నా నమ్మకం. నేను ఎప్పటికీ స్థిరంగా ఉండాలని.. నా లోపాలు గుర్తించి మెరుగుపరుచుకుంటూ నటుడిగా కర్తవ్యాన్ని నిర్వర్తించాలనుకుంటున్నా. ఎంతో ఆలోచించిన తర్వాత ఒక నిర్ణయం తీసుకున్నా. స్టార్ ట్యాగ్స్‌ను మర్యాదపూర్వకంగా తిరస్కరిస్తా. నా అభిమానులు, మీడియా, సినీ ప్రముఖులు, తోటి భారతీయులంతా నన్ను కేవలం కమల్ హాసన్ లేదా కమల్ లేదా కె.హెచ్. అని పిలవాలని అభ్యర్థిస్తున్నా. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి బిరుదులతో మీరు నాపై చూపించిన ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా మూలాలకు నేను కట్టుబడి ఉండాలని.. నటుడిగా బాధ్యత నిర్వర్తించాలని అనుకుంటున్నా. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం'' అని ఆయన పేర్కొన్నారు. నటీనటులు స్టార్ ట్యాగ్స్‌ను దూరంపెట్టడం ఇది తొలిసారి కాదు. కోలీవుడ్‌కు చెందిన అజిత్ ఇప్పటికే ప్రకటించారు. తనని కేవలం అజిత్ కుమార్ లేదా అజిత్, ఏకే అని పిలవమని తెలిపారు. తెలుగులో నటుడు నాని స్టార్ ట్యాగ్స్‌పై వ్యతిరేకత వ్యక్తంచేశారు. తనని నేచురల్ స్టార్ అని కాకుండా కేవలం నాని అని మాత్రమే పిలమన్నారు.

## ఆ దర్శకులతో పనిచేయడం కష్టం.. బాగా ఏడ్చేశా

బాలీవుడ్ దర్శక ద్వయం రాజ్ అండ్ డీకే ను ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు నటి సమంత. వారితో వర్క్ చేయడం ఎంతో కష్టంగా ఉంటుందన్నారు. తమ కాంబోలో వచ్చిన తొలి ప్రాజెక్ట్ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' సిరీస్ షూట్ రోజులను గుర్తుచేసుకున్నారు. షూట్‌లో తాను బాగా ఏడ్చేశానని చెప్పారు. "రాజ్ అండ్ డీకేతో కలిసి పని చేయడంతో పోలిస్తే తెలుగు, తమిళం చిత్రాల్లో వర్క్ చేయడం చాలా ప్రశాంతంగా ఉంటుంది. సాధారణంగా నా సినిమాల్లో ఒక రోజుకు రెండు లేదా మూడు సీన్స్ షూట్ చేసేవారు. కానీ ఇక్కడ అలా కాదు.. ఒక గంటలోనే ఆ సీన్స్ చిత్రీకరిస్తారు. రాజీ (ది ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత రోల్) పాత్రకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలు, ఫైట్ సీక్వెన్స్‌లను మొదటి షెడ్యూల్‌లోనే షూట్ చేశారు. రెండు రోజుల తర్వాత ఏడ్చుకుంటూ మా మేనేజర్‌కు ఫోన్ చేశా. నా వల్ల కావడం లేదు. ఇంటికి వచ్చేస్తానని చెప్పా. రానురాను వారి వర్కింగ్ స్టైల్‌కు అలవాటు పడ్డా. 'సిటడెల్ : హనీబన్నీ' కోసం మరోసారి ఈ టీమ్‌తో కలిసి వర్క్ చేయడం నాకు నచ్చింది'' అని సమంత తెలిపారు.ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న రాజ్ అండ్ డీకే మాట్లాడుతూ.. "ది ఫ్యామిలీ మ్యాన్ 2' షూట్ సమయంలో సమంత ఎన్నోరకాల భావోద్వేగాలతోసతమతమవుతున్నారని మాకు తెలియదు. చెన్నైలో రెండు రోజులు షూట్ పూర్తి కాగానే ఆమె మా వద్దకు వచ్చి.. చిత్రీకరణ పూర్తైందా? లేదా ఇంకేమైనా చేయాలా? అని అడిగింది. మేము అయిపోయింది అని చెప్పగానే తను చిన్నపిల్లలా ఏడ్చేసింది. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. మేమిద్దరం ముఖాలు చూసుకుంటూ నిలబడ్డాం. ఆమెను బాగా కష్ట పెడుతున్నామని అర్థమైంది'' అని చెప్పారు.'ది ఫ్యామిలీ మ్యాన్ 2' కోసం రాజ్ అండ్ డీకేతో తొలిసారి సమంత వర్క్ చేశారు. ఆ సిరీస్‌లో సమంత పాత్రకు విశేష ఆదరణ లభించింది. వీరి కాంబోలో వచ్చిన రీసెంట్ 'సిటడెల్: హనీ బన్నీ'. వరుణ్ ధావన్ కీలక పాత్ర పోషించారు. స్పై యాక్షన్ కథాంశంతో ఇది సిద్ధమైంది. ఎన్నో అంచనాల మధ్య నవంబర్ 7న అమెజాన్ ప్రైమ్ వేదికగా విడుదలైంది. హనీగా సమంత నటన యాక్షన్ ప్రియులను ఆకట్టుకుంది.



## అలియా భట్‌తో సినిమా.. నాగ్ అశ్విన్ ఏమన్నారంటే!

'కల్కి'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు నాగ్‌అశ్విన్. దీంతో ఆయన తర్వాత ప్రాజెక్ట్‌లపై సినీప్రియుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ టాలెంటెడ్ దర్శకుడు బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్‌తో ఓ లేడీ ఓరియంటెడ్ సినిమా తీయనున్నారంటూ వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ కోసం అలియాతో చర్చలు కూడా జరిపినట్లు జోరుగా ప్రచారమవుతోంది.
ఈవిషయంపై నాగ్ అశ్విన్ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఆ వార్తలన్నీ రూమర్సేనని స్పష్టంచేశారు. అలాగే తన తర్వాత సినిమా 'కల్కి2' అని అన్నారు. ప్రస్తుతం తాను 'కల్కి 2' పనుల్లో మాత్రమే బిజీగా ఉన్నట్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు తెరపడింది. నాగ్ అశ్విన్ గతంలో కీర్తిసురేశ్‌తో 'మహానటి' తీసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇదేతరహాలో అలియాతో కూడా ఓ సినిమా చేయనున్నట్లు కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియాల్లో వార్తలు వస్తోన్నాయి. ఈ విషయంపై నాగ్ అశ్విన్ క్లారిటీ ఇవ్వడంతో వాటికి చెక్ పడింది. ఇక ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన 'కల్కి 2898 ఏడీ' విడుదలైన అన్ని ప్రాంతాల్లో ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడీ చిత్రం జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జనవరి 3వ తేదీ జపాన్‌లో రిలీజ్ కానుంది. తాజాగా దీనికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేయగా అక్కడ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మరోవైపు 'కల్కి' పార్ట్2 షూటింగ్ జనవరి, ఫిబ్రవరిలో మొదలుపెట్టే అవకాశం కనిపిస్తోంది. చిత్రీకరణ ప్రారంభమైన తర్వాత పార్ట్ 2కు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని నిర్మాతలు గతంలో తెలిపారు. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే రెండో పార్ట్‌కు సంబంధించి కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. మరికొన్ని కీలక సన్నివేశాలు, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిచేయాల్సి ఉంది.



## ఈ వారం థియేటర్‌లో క్రేజీ మూవీలు.. ఓటీటీలో అలరించే సిరీస్‌లు..

వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు యువ కథానాయకుడు వరుణ్ తేజ. ఆయన కీలక పాత్రలో కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన పీరియాడిక్ క్రైమ్ డ్రామా 'మట్కా'. మీనాక్షి చౌదరి కథానాయిక. 'వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్‌కు వస్తాడు. అక్కడి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్‌లా ఎలా మారాడనేది ఆసక్తికరం. వరుణ్‌లోని నటుణ్ని.. యాక్షన్ హీరోని అన్ని కోణాల్లో ఆవిష్కరించే చిత్రమిది'అని 'మట్కా' టీమ్ చెబుతోంది. నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి సంయుక్తంగా నిర్మించారు.




Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657